గోగులు పూచె గోగులు కాచే ఓ లచ్చా గుమ్మాడి

గోగులు దులిపే వారెవరమ్మా ఓ లచ్చా గుమ్మాడి || గోగులు పూచె ||

ఓ లచ్చా గుమ్మాడి ఓ లచ్చా గుమ్మాడి

పొద్దు పొడిచే పొద్దు పొడిచే ఓ లచ్చా గుమ్మాడి

పుత్తడి వెలుగులు కొత్తగా మెరిసే ఓ లచ్చా గుమ్మాడి || పొద్దు పొడిచే ||

పొద్దు కాదది నీ ముద్దు మోమున దిద్దిన కుంకుమ తిలకమే సుమా ||2||

వెలుగులు కావవి నీ పాదాలకు అలదిన పారాణి జిలుగులే సుమా..

ముంగిట వేసిన ముగ్గులు చూడు ఓ లచ్చా గుమ్మాడి

ముత్యాల ముగ్గులు చూడు ఓ లచ్చా గుమ్మాడి || ముంగిట వేసిన ||

ముంగిలి కాదది నీ అడుగులలో పొంగిన పాల కడలియే సుమా ||2||

ముగ్గులు కావవి నా అంతరంగాల పూచిన రంగవల్లులే సుమా..

మల్లెలు పూచె మల్లెలు పూచె ఓ లచ్చా గుమ్మాడి

వెన్నెల కాచె వెన్నెల కాచె ఓ లచ్చా గుమ్మాడి || మల్లెలు పూచె ||

మల్లెలు కావవి నా మహలక్ష్మి విరజల్లిన సిరి నవ్వులే సుమా ||2||

వెన్నెల కాదది వేళ తెలిసి ఆ జాబిలి వేసిన పానుపే సుమా..



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org